**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 23 ఆగష్టు, 2020.**

# ప్రజల సహకారం తీసుకొని కరోనా బాధితులను ఆదుకోవాలి

ఈ రోజు నెల్లూరు ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రిలో కరోనా వ్యాధితో చనిపోయిన వారికి సిపియం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు నిర్వహించడానికి స్వయానా వారి కుటుంబ సభ్యులే ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలోనే సిపిఐ(యం) కార్యకర్తలు స్వచ్ఛందంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వీరిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ అభినందిస్తున్నది.

క్వారంటైన్ సెంటర్లలో ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. సెల్ఫ్ క్వారంటైన్‌లో వైద్య సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. అంత్యక్రియలు నిర్వహణ కూడా కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు సహకారాన్ని తీసుకొని లోపాల్ని అధిగమించాలని కోరుతున్నాం. స్వచ్ఛందంగా సేవలందించడానికి 550 మంది వలంటీర్ల లిస్టు గురించి ప్రభుత్వానికి ఇంతకుముందే తెలియజేశాం. ఇలాంటి వారి సేవలను స్వీకరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి